చౌదర్‌పల్లి భూముల ఆక్రమణలపై విచారణ జరపండి

జిల్లా కలెక్టర్‌ను ఆదేశించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

దుబ్బాక, జూన్ 7, ప్రభాతవార్త :

భూంపల్లి-అక్బర్‌పేట మండలం చౌదర్‌పల్లి గ్రామంలో అసైన్డ్ భూముల అక్రమణలపై విచారణ జరపాలని జిల్లా కలెక్టర్‌ను ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. శనివారం ఆయన మాట్లాడుతూ భూముల అక్రమణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి 15 రోజులలో తమకు నివేదిక సమర్పించాలన్నారు. అసైన్డ్ భూములు పేదల బతుకు దేరువు కోసం మాత్రమే ప్రభుత్వాలు పంపిణీ చేశాయని ఆయన గుర్తు చేశారు.

పెద్దల చేతుల్లోకి వెళ్లిన భూములను స్వాధీనం చేసుకొని తిరిగి పేదలకే పంపిణీ చేయాలన్నారు. ఎస్సీ,ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన కమిషన్ చూస్తూ ఉరుకోదన్నారు. భారత రాజ్యాంగం, చట్టాలు, హక్కులు ఎస్సీ, ఎస్టీలకు కల్పించాయని వాటిని కాల రాయడం ఎవరి తరం కాదన్నారు. హక్కుల పరిరక్షణే తమ బాధ్యత అని స్పష్టం చేశారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ : వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 7 (ప్రభాతవార్త): త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజక వర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ముస్లింలకు ప్రతాప్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రజలకు దయా కరుణ సహాయం చేయాలని సందేశం ఇస్తుందన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ పట్టణంలో ముస్లింల కోసం సుమారు రూ.20 కోట్ల అభివృద్ధి చేశారని, ముస్లిం పేద ఆడబిడ్డల వివాహాల కోసం షాదిఖానా నిర్మించారన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తూ వారి గౌరవాన్ని పెంచారని అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుంటూ ఇప్పటి వరకు ఒక్క రూపాయి సంక్షేమ ఫలాలను ముస్లిం సోదరులకు అందివ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్‌అలీ, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, నాయకులు గుంటుకు రాజు, మర్కంటి కనకయ్య, బొగ్గుల చందు, అజీజ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

చిన్నశంకరంపేట, జూన్ 7, ప్రభాతవార్త: జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ మహత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మడూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు.జిల్లాలోని మత్స్యకార సంఘాల ఆర్థిక ప్రయోజనాల పెంపొందించే దిశగా చేపల కొలనుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన చేప కొలనుల నిర్మాణాల పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకునిరావాలన్నారు. మండలంలో వారి నిర్దిష్ట మైన లక్ష్యాల ద్వారా ఫిష్ పాండ్స్ పెద్ద ఎత్తున నిర్మాణం చేపట్టడం నీటి సంరక్షణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తూ భూమిలేని నిరుపేదకు ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హత పొందాలన్నారు. ఉపాధి హామి పనుల వద్ద తాగునీటి, ఇతర సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఫిష్ పాండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి గ్రౌండింగ్ చేసుకున్నట్లయితే చేపల పెంపకంతో మత్స్యకార సంఘాలకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఆయన వెంట ఎంపీడీవో దామోదర్, ఎపీవో రాజ్ కుమార్‌లు ఉన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

-శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్



బండ ప్రకాష్‌కు జ్ఞాపికను అందజేసి సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

మర్కుక్, జూన్ 7 (ప్రభాతవార్త):

శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ముదిరాజ్ అన్నారు. మండలపరిధిలోని పాములపర్తిలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయాన్ని శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు అమ్మవారి మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనకదుర్గమ్మ తల్లి దీవెనలు అందరికి అందాలని, ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, చిన్నబోయిని సావిత్రి కృష్ణముది రాజ్ ఏర్పాటుచేసిన మహా అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

నాగల్‌గిద్ద, జూన్ 7, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందిన పర్యావరణ ప్రేమికుడు పాలడుగు జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముక్తాపూర్‌లోని పాండురంగ స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజాకార్యక్రమాలు నిర్వహించి ఆలయ ఆవరణలో తులసి మొక్కలు నాటారు. ప్లాస్టిక్ నిర్మూలకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నగేష్, విఠల్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

వామపక్ష నాయకుల డిమాండ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ఛత్తీస్ ఘడ్‌లో కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కారు నేతృత్వంలో అపరేషన్ కగార్ పేర సాగిస్తున్న నరమేధాన్ని వెంటనే నిలుపుదల చేసి కాల్పుల విరమణను ప్రకటించాలని..తక్షణమే మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని వామపక్ష పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కేంద్ర ప్రభుత్వం అపరేషన్ కగార్‌ను ఆపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో సీపీఐ, సీపీఎం,ఇతర వామపక్ష, ప్రజాఫ్రంట్, పౌర సంఘాలు, దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి, ప్రజానఫ్రంట్ అధ్యక్షులు సత్తయ్య, సీఎల్‌సి నాయకులు శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు భీంసేనలు మాట్లాడారు. గత 18 నెలలుగా భారత అడవుల్లో కేంద్ర సర్కారు అపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుందన్నారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్‌లో కేంద్ర ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, సుధాకర్‌లు మృతిచెందారని తెలిపారు. అపరేషన్ కగార్ నిలిపి వేసి శాంతి చర్చలు జరపాలని మేధావులు, ప్రజాస్వామికవాదులు కోరిన కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న నరమేధాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు లక్ష్మణ్, శంకర్, బన్సీలాల్, గోపాలస్వామి, శశిధర్, భాస్కర్, చంద్రం, నరేష్,సుధాకర్, సంపత్, జనార్దన్, బాలనర్సయ్య, వెంకట్, రవీంద్రచారి, రంజిత్‌రెడ్డి, అభిరాం, అనిల్, విజయ్‌లు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

రైతులను ఆర్థికంగా నిలబెట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

హుస్నాబాద్ రూరల్, జూన్ 7, ప్రభాతవార్త

రాష్ట్రంలోని రైతులను ఆర్థికంగా నిలబెట్టాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని మార్కెట్ యార్డులో రెండవ రోజు కొనసాగుతున్న రైతు మహోత్సవ వేడుకలకు రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డితో కలసి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 150 స్టాల్‌లను తిరిగి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులకు ఉన్న ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆహర్నిశలు శ్రమిస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వచ్చిన ధరణి పోర్టల్ ద్వారా ఎంతో మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు వారి ఇబ్బందులు తొలగించేందుకు తమ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులనే గ్రామాలకు పంపిస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో రైతులు ఎక్కువ నష్టపోవడానికి కారణం నకిలీ విత్తనాలు, మల్టీనేషనల్ కంపెనీలే అని వాటి వల్లే రైతులు ఆగమైపోతున్నారన్నారు. అందుకే రైతులకు విత్తన హక్కులను కల్పించే దిశగా విత్తన చట్టాన్ని రాష్ట్రంలో తీసుకురాబోతున్నామన్నారు. అందుకోసమే జిల్లాల వ్యాప్తంగా విత్తన కమిటీలు వేశామని, కమిటీలు జిల్లాల వ్యాప్తంగా తిరిగి రైతుల అభిప్రాయాలను సేకరించనున్నట్లు వివరించారు. కేంద్రప్రభుత్వాన్ని ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రం ఈ విషయంలో త్వరగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరు నెలల క్రితం రైతు కమిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు.రైతులకు కులం, మతం లేదని, రైతంటే ఒక శాస్త్రవేత్తతో సమానమన్నారు. ఎక్కడడెక్కడ ఏ పంటలు ఎక్కువ పండుతాయే ఆ ప్రాంత రైతులు అవే పంటలు సాగు చేస్తూ అధిక లాభాలు పొందాలన్నారు.ఎక్కడ ఏ పంటలు ఎక్కువ పండితే అక్కడ ఆ పంటల విక్రయించుకునేందుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ ప్రాంత రైతులు కోతులతో ఇబ్బందులు పడుతున్నారని, సోలార్ ఫెన్సింగ్‌లువేసుకునేందుకు నాబార్డు సమావేశాల్లో చర్చించామని సపోర్టు చేసేందుకు నాబార్డు సైతం ముందుకు వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాదాన్యత ఇవ్వకపోవడం బాధాకరమైన విషయమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, వ్యవసాయశాఖ అధికారి శ్రేయ, అక్కన్నపేట వ్యవసాయ అధికారి తస్లీనా సుల్తానాబేగం తదితరులు ఉన్నారు.

మార్కెట్ యార్డులో స్టాల్స్ పరిశీలిస్తున్న రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

కేంద్ర పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలదే

-బిజెపి రాష్ట్ర నాయకులు ఎల్లు రాంరెడ్డి

గజ్వేల్ టౌన్, జూన్ 7 (ప్రభాతవార్త): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని బిజెపి రాష్ట్ర నాయకులు ఎల్లు రాంరెడ్డి, ఏర్పుల వెంకటరమణ, ఉప్పల మధుసూదన్‌లు అన్నారు. మెదక్ ఎంపి రఘునందన్‌రావు, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ఆదేశాల మేరకు శనివారం బిజెపి మండల సంకల్ప సభ సమావేశాన్ని మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడి ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాల గురించి, కేంద్రం అమలుచేస్తున్న పథకాలను ప్రతి బూతు స్థాయి వరకు తీసుకెళ్ళాలని తెలిపారు. ప్రధాని మోడి సమర్థవంతమైన నాయకత్వంలో దేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, వికసిత్‌భారత్ లక్ష్యం సాకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందన్నారు. అనంతరం పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటారు. కార్యక్రమంలో బిజెపి మండల సీనియర్ నాయకులు వంజరి రాజు, బారు చంద్రయ్య, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్, ఇప్ప స్వామి, రమాకాంత్, మహేష్‌చారి, గ్రామ బూత్ అధ్యక్షుడు బాసు రాజు, కార్యక్రమ కన్వీనర్లు బారు అరవింద్, శ్రీకాంత్‌గౌడ్, మండల నాయకులు అనిల్, రాజు, వినోద్, శివప్రసాద్, స్వామి, లక్ష్మణ్, చందు, శ్యాంకుమార్, లక్ష్మినారాయణ, నర్సింహారెడ్డి, చందు, నగేష్, అరవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

చిన్నశంకరంపేట, జూన్ 7,ప్రభాతవార్త:

ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలపై ఆరా తీసి సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల. పనితీరు, ఆస్పత్రి సిబ్బంది సమయపాలన సీసీటీవీ కెమెరాల ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అందరూ కూడా సమయపాలన పాటిస్తున్నారని కలెక్టర్ చెప్పారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మందుల నిల్వలు సరిపడా ఉంచుకోవాలని ఆసుపత్రిలో రోగులపట్ల సమన్వయంత వ్యవహరించి చికిత్సలు అందించాలన్నారు. మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని, ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చిన్నశంకరంపేటలోని పిహెచ్‌సిలో రికార్డులను తనిఖీచేస్తున్న రాహుల్ రాజ్

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడో ?

పల్లెల్లో నిలిచిన అభివృద్ధి.. ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి పనులకు ఆటంకం

టేక్మాల్, జూన్ 7, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ పాలకవర్గం గడువు ముగిసి 16 నెలలు గడిచినా నేటికీ ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాలలో అభివృద్ధి పనులు ఎక్కడిక క్కడ నిలిచిపోయాయి.అధికారుల పాలనలో నిధుల కొరతతో జిపి కార్మికులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో పంచాయతీలు కొట్టమిట్టాడుతున్నాయి. మరోవైపు ఉత్సహంగా ప్రభుత్వ ఏర్పాటుకు కృషినచేసిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ఎన్నికలు వస్తే పోటీచేద్దామని ఆశించినవారికి నిరాశ మిగులుతుంది. గత పాలకవర్గంలో అభివృద్ధి పనుల పేరిట లక్షలాది రూపాయలు వెచ్చించి పనులు చేపట్టినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పాతబిల్లులు చెల్లించకపోవడంతో గతంలో పోటీ చేసిన అభ్యర్థులతోపాటు, ప్రస్తుతం పోటీ చేయబోయే అభ్యర్థులు సైతం వెనకడుగు వేసే పరిస్థితి క్షేత్రస్థాయిలో కనబడుతుంది. ప్రభుత్వం వద్ద నిధులులేవని ప్రభుత్వ పెద్దలే చెబుతున్న కారణంగా వచ్చే పంచాయతీఎన్నికల్లో లక్షలు ఖర్చు చేసి పోటీచేయడానికి అభ్యర్థులు ఆసక్తి చూపించ లేకపోతున్నారు. కొత్త రిజర్వేషన్లతో ఎలక్షన్లు నిర్వహిస్తారా అన్న అంశం తేలకపోవడంతో ఏం చేయాలో పాలు పోవడంలేదని ఆశావాహులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పంచాయతీ ఎలక్షన్లలో పోటీ చేయడానికి ముందుకు వెళ్లాలా లేక పోటీచేయకుండా ఉండాలా అనే సందిగ్ధం అభ్యర్థుల్లో నెలకొంది.ప్రభుత్వం ఏర్పడగానే పంచాయతీ ఎలక్షన్లు నిర్వహిస్తామని ప్రచారంతో చేయడంతో సర్పంచులుగా పోటీచేసే ఆశావాహులు ఇప్పటికే పలు కుల సంఘాలతో చర్చలు జరిపి కొంతవరకు ఖర్చులు కూడా చేశామని అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆర్థికపరమైన ఇబ్బందులు

ఎదుర్కొంటున్నామని ఆశావాహులు ఆవేదనలు వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ పాలక వర్గం పదవీ కాలం ముగిసినప్పటికి ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో పోటీలో ఉంటామని ఆశలు పెట్టుకున్న ఆశావాహులు ఆలస్యం అవుతుండడంతో ప్రస్తుత పరిస్థితులను బట్టి ఏం చేయాలో తెలియక పోటీచేసే విషయంలో వెనుకంజ వేస్తున్నట్లు స్పష్టంగాతెలుస్తుంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులనుబట్టి ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు అభ్యర్థులు తెలిపారు. అంతేకాకుండా గత పాలకవర్గంలో సర్పంచులుగా ఆయా గ్రామాల్లో చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాజీ సర్పంచులు ఆవేదనను వ్యక్తం చేశారు. దీనికి తోడు ప్రభుత్వం వద్ద నిధులు లేవని ప్రచారం నేపథ్యంలో పోటీ చేసి గెలిచినా పెద్దగా ఉపయోగం ఉండదనే ఆలోచనతో పోటీ చేసే అభ్యర్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పోటీ చేసి, తీరా గెలిచాక ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకపోతే తమ పరిస్థితి ఏంటి అని ఆందోళనలో అభ్యర్థుల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలతో పాటు, ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేర్చడంలో ముందుండే సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, జడ్పిటిసిలు లేకపోవడంతో గ్రామాల్లో పాలన పడకేసిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేవారు. వార్డు సభ్యుల నుంచి మొదలుకొని జడ్పీ చైర్మన్ వరకు ఎవరూ లేకపోవడంతో వారు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీగా ఉండడంతో రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందినప్పటికీ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందో, లేదో అనే సందిగ్ధంలో ఆశావాహులు ఉన్నారు. పోటీచేసి గెలుపొందాక ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైతే తమ పరిస్థితి ఏమిటని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి గ్రామాల్లో నూతన పంచాయతీల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను వేగంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించినట్లయితే ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలోకి వెళ్తాయని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

ఈద్గాలో ప్రార్థనాలు చేస్తున్న ముస్లింలు

జిల్లాలో ఘనంగా బక్రీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలో ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. పండగను పురస్కరించుకొని ఉదయానే న్ల నూతన వస్త్రాలు ధరించిన ముస్లింలు సమీప ఈద్గాల్లో ప్రార్థనలు జరిపారు. సిద్దిపేట పట్టణంలోని ప్రధాన ఈద్గా, చిన్నమసీదు, పెద్దమసీదుతోపాటు చుట్టు పక్కల గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సిద్దిపేటతోపాటు జిల్లాలోని అయా మండలాల్లో బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు.

ఈద్గాల వద్ద బందోబస్తును పర్యవేక్షించిన: ఎసిపి

బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఏసీపీ

జిల్లా కేంద్రంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్గా,మసీదుల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఏసీపీ రవీందర్‌రెడ్డి పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలోని మెదక్, కరీంనగర్ రోడ్డు, కమాన్, బరాయి మామ్ తదితర ప్రాంతాలలోని ఈద్గాలను ఆయన పరిశీలించి బందోబస్తు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లాలోని గజ్వేల్, హుస్నాబాద్ పట్టణాలలో ఏసీపీలు సదానందం, నరసింహులు బందోబస్తును పర్యవేక్షించారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

మనూర్, జూన్ 7, ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ప్రతి శనివారం ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. శనివారం గ్రామానికి చెందిన నిర్జఫ్ల విజయ వెంకట రెడ్డి దంపతులు ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు అన్నదానం చేసిన దాతలకు గ్రామ భక్తులు ఘనంగా సన్మానించారు.

నీట మునిగి యువకుడి మృతి

పాపన్నపేట, జూన్ 7, ప్రభాతవార్త : చేపలవేటకు వెళ్లి నీట మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని పోడ్చెన్‌పల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. పోడ్చెన్‌పల్లి గ్రామానికి చెందిన భామిని బాలరాజు(29) కులవృత్తి, కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం మార్గశిర కార్తె కావడంతో శివారులోని గండంచెరువులో కులస్తులతో కలిసి చేపలవేటకు వెళ్లగా ప్రమాదవశాత్తూ వల తట్టుకొని నీటిలో మునిగిపోతుండటంతో అక్కడే ఉన్న స్థానికులు వెంటనే గమనించి కాపాడేందుకు వెళ్లేలోపే నీటిలో మునిగి పోవడంతో పోలీసులకు సమాచారం అందించి మృతుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీసినట్లు తెలిపారు. ఈవిషయమై పాపన్నపేట పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. కాగా మృతుడికి భార్య గర్భిణీ సంతోషతోపాటు మూడు సంవత్సరాల కూతురు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

భార్యకు తీవ్ర గాయాలు

కంగ్టి, జూన్ 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని తుర్కవాడగవ్ గ్రామానికి చెందిన చిన్నవెంకట్ భార్య జానూబాయితో కలిసి మహారాష్ట్ర లోని సోదరుడి కుమార్తె ఇంట

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి : కార్పొరేటర్ జితేందర్‌నాథ్

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, జూన్ 7 ప్రభాతవార్త:
ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళుతున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సెయింట్ పాయిస్ పాఠశాల నుంచి అల్వాల్ హిల్స్, పల్లవి పాఠశాల, పంచ్‌షీల్ ఎన్‌క్లేవ్, వజ్రా ఎన్‌క్లేవ్, చేతన ఎన్‌క్లేవ్ వరకు 30లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. సిసి రోడ్డు ఏర్పాటు ద్వారా పలు కాలనీ వాసులు ఇబ్బందులు తొలగనున్నాయని జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, మల్లిఖార్జున్, శ్రీనివాస్, ఉదయ్ కుమార్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణోత్సవం

కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, జూన్ 7 ప్రభాతవార్త:
అల్వాల్ హిల్స్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం 7వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలులో పాలు పంచుకున్నారు. మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ ఉత్సవాలులో పాల్గొన్ని స్వామి దర్శనం చేసుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడం జరిగింది.

భారత్,చైనాల మధ్య వైద్య సంబంధాలు మరింత బలోపేతం

అఫ్జల్‌గంజ్,జూన్ 7 ప్రభాతవార్త: భారత్ చైనాల మధ్య వైద్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యే దిశగా కృషి చేసే లక్ష్యంతో 11మందితో కూడిన భారతీయ వైద్య బృందం చైనా బయలు దేరింది.భారత్ చైనా మిత్ర మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్‌రెడ్డి నాయకత్వానా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ దూవ్వూర్ ద్వారకనాథ రెడ్డి తదితరులతో కూడిన వైద్య మిత్రబృందం బయలు దేరి వెళ్లింది.ఈనెల 9వ తేది నుంచి 15వ తేది వరకు చైనాలో నిర్వహించ బోయేభారత చైనా 7వ సంయుక్త వైద్య బృందం వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వెళ్లినట్లు చెప్పారు. డాక్టర్‌పి. విరావు,డాక్టర్ జతిన్‌కుమార్,రాకేష్‌రెడ్డి,సాయిసుధాకర్‌లు బృందం లో ఉన్నారు.మధ్యమైత్రి అవగాహనపెంపొందించాలనే దృక్పథంతో పర్యటనలు కొనసాగిస్తున్నాయి.ఇప్పటి వరకు ఆరు బృందాలు ఇరు దేశాల్లో పరస్పర పర్యటనలు చేసినట్లు తెలిపారు.ప్రధానంగా వైద్య రంగ అభివృద్ధిని అధ్యయనం చేయడం చైనా,వైద్య విధానాలు తెలుసుకోవడం,ఇరు దేశాల మంచి వైద్య పరిజ్ఞానాన్ని పంచుకోవడం,వైద్యసంస్థల మధ్య అవగాహన పెంచడం,ప్రజల మధ్య స్నేహ సౌహార్దాన్ని బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఈన మావేశంలో తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలకు పాల్పడ్డ కేశవులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న డా.రాజేష్‌నాయక్

సైఫాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: గత దశాబ్ధకాలంగా రాష్ట్ర సీడ్ సర్టిఫికేషన్ అథారిటి డైరెక్టర్ పదవిలో అక్రమంగా కొనసాగుతూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్న డా.కేశవులపై సమగ్ర విచారణ జరిపి వెంటనే పదవి నుంచి తొలగించాలని గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది. ఈమేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఏసి ఛైర్మన్ డా.రాజేష్‌నాయక్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగే ఓఈసిడి అంతర్జాతీయ సదస్సు నుంచి అతన్ని తొలగించాలని కోరారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులకు లక్షల కొద్ది ఆయన డబ్బులు ముట్టజెప్పి అక్రమంగా పదవుల్లో కొనసాగుతున్నారని ఆరోపించారు. ఆతని అవినీతి, అక్రమాలు తెలుసుకున్న సిఎం రేవంత్‌రెడ్డి కేశవులను సీడ్ ఎండి పదవి నుంచి తొలగించిన తరువాత కూడా ఆతను ఓఈసిడి డైరెక్టర్‌గా కొనసాగుతున్నారని, ఈ సంస్థ తరుపున 20 దేశాలలో తిరిగి ప్రభుత్వ ధనాన్ని వృదాగా ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. అతని అవినీతిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడ్ కార్పోరేషన్ ఛైర్మన్,అగ్రికల్చర్ యూనివర్సిటి విసిని కలిసి ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు.

వ్యర్థాల తొలగింపు ప్రక్రియను పరిశీలించిన డిసి

అత్తాపూర్ జూన్6,ప్రభాతవార్త : బక్రిద్ పండుగ సందర్భంగా పరిసరాలు శుభ్రంగా ఉండేలా తమ సిబ్బంది చర్యలు చేపట్టినట్లు రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు. శనివారం బక్రిద్ పండుగ దృష్ట్యా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఫోర్ట్ వ్యూ కాలనీ,ఎంఎం పహాడీ,సూలేమన్ నగర్,చింతల్‌మెంట్ తదితర ప్రాంతాలలో ఇంటింటికి జంతు వ్యర్థాల సేకరింపు ప్రక్రియను డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరూ కూడా పరిసరాలు శుభ్రంగా ఉండేలా తమ సిబ్బందికి సహకరించాలని ఎవ్వరూ కూడా జంతు వ్యర్థాలను రోడ్లపై పడివేయరాదని సూచించారు.

సుస్థిర భవిష్యత్తును అందించడమే బాధ్యత

అత్తాపూర్ జూన్7,ప్రభాతవార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గ్రీవ్స్ కాటన్ లిమిటెడ్ వారి ఈమొబిలిటీ విభాగం అయిన గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ (జీఈఎంఎల్) సంస్థ హైదరాబాద్‌లో ప్రగతి మోటో ఉప్పల్ అనే కొత్త యాంపియర్ డీలర్‌ను నియమించుకుంది. దీంతోపాటు ఉత్సాహంతులైన కస్టమర్లకు ఎలక్ట్రిక్ స్కూటర్లను అందజేయడం ద్వరా ఒక డెలివరీ డ్రైవ్ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధి మాట్లాడుతూ...ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని డీలర్ నియామకం అనేది సుస్థిర భవిష్యత్తుపై మా బాధ్యతాయుత ప్రవర్తనకు ఒక బలమైన నిదర్శనమన్నారు.

సాహితీసేవా తత్పరులు డాక్టర్ వాసా ప్రభావతి : కెవి.రమణాచారి

చిక్కడపల్లి, జూన్ 7 ప్రభాతవార్త: సాహితీసేవా తత్పరులు డాక్టర్ వాసా ప్రభావతి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డాక్టర్ వాసా ప్రభావతిశాస్త్రి జయంతి సందర్భంగా ప్రముఖ పద్యకవి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీ పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య అనుమాండ్ల భూమయ్యకు 'డాక్టర్ వాసా ప్రభావతి జీవత సాఫల్య ప్రతిభా పురస్కారం' అదే విధంగా ప్రముఖ విద్యావేత్త వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఆచార్య సూర్యా ధనంజయ్ 'డాక్టర్ వాసా ప్రభావతి గురుదేవోభవ గురు పురస్కారం' ప్రదానం చేసే కార్యక్రమం ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.వి.రమణాచారి పురస్కారాలను అందించి ప్రసంగించారు. మహిళల కోసం ప్రత్యేకంగా 'లేఖిని' మహిళా చైతన్య సాహితీ సంస్థ ద్వారా సాహితీ సేవ చేశారని, ఎందరో వర్ధమాన కవయిత్రులకు మార్గనిర్దేశనం చేశారన్నారు. అటువంటి రచయిత్రులను ప్రోత్సహిస్తూ ప్రతి ఏడాది 'మాతృదేవోభవ' పేరుతో పురస్కారాలను

ఆచార్య అనుమాండ్ల భూమయ్య, ఆచార్య సూర్యా ధనంజయ్‌లకు పురస్కారాలను ప్రదానం చేస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి

అందించే గొప్ప సంస్కారాన్ని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి శైలజామిత్ర, పాలపిట్ట సంపాదకుడు గుడిపాటి వెంకటేశ్వర్లు, సాహితీకిరణ్ సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, వాసాప్రభావతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వాసా ప్రకాశ్, మీనాక్షి, నిర్వాహకులు మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వాసా ప్రభావతి స్మారక కవిత, కథల పోటీల విజేతలకు కూడా బహుమతులు అందించి గౌరవించారు. ఈ సందర్భంగా స్వరకిన్నెర నిర్వహణలో కూచిపూడి నృత్య ప్రదర్శనను వాసవీ చౌదరి, ఎన్.రమ్యవేణి, ఆశ్రిత షిండే, సహస్ర ప్రదర్శన అందరిని అలరించింది.

మావోయిస్టులను తక్షణమే కోర్టులో హాజరుపరచాలి

సైఫాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: బీజాపూర్ పోలీసుల నిర్భందంలో ఉన్న మావోయిస్టులను తక్షణమే కోర్టులో హాజరుపరచాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు డిమాండ్ చేశారు. పది మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం ఉందని, అందులో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలార ఆడేళ్ళు అలియాస్ భాస్కర్ వంటి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి మధ్య డి ఏరియా కార్యదర్శి సీటు రామన్న డిసి మెంబర్ మున్న సునీత మహేష్‌లతోపాటు పది మంది మావోయిస్టులను పోలీసులు ప్రాణాలతో అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. అయితే వారి అరెస్టును చూపించకుండా 5వ తేదీన సుదాకర్‌ను కాల్చిచంపారని, 6వ తేదీన మైలారపు ఆడేలును కాల్చిచంపారని, ఇక మిగిలినవారిని కోర్టులో హాజరుపరాచాలని వారు డిమాండ్ చేశారు. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల స

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

మావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక హక్కులు, పౌర హక్కులు పూర్తిగా ప్రమాదంలో పడ్డాయని, అందులో భాగంగా రోజుకొకరిని కాల్చిచంపడమే ఇందుకు నిదర్శనమని, మనందరం ఈ విధానాన్ని వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజారాం, పి.ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ పిఎస్‌లో విచారణకు హాజరైన మన్నె క్రిశాంక్

అత్తాపూర్ జూన్7,ప్రభాతవార్త :
మిస్ వరల్డ్ పోటిలలో మిస్ ఇంగ్లాండ్‌పై కాంగ్రెస్ నాయకులు అసభ్యకరంగా ప్రవర్తించారని పలు కథనాలు ఇంగ్లాండ్ వార్త సంస్థలు ప్రచురించాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ పత్రికా ప్రకటనలను తన ట్వీటర్‌లో ట్వీట్ చేశారు.దీనిపై కాంగ్రెస్ నాయకులు ఫహీం ఖురేషి ఫిర్యాదు చేయడంతో రాజేంద్రనగర్ పోలీసులు బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ కు నోటిసులు జారి చేయడంతో శనివారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు లీగల్ సెల్ సభ్యులతో కలిసి మన్నె క్రిశాంక్ వచ్చి విచారణ ఇచ్చారు.

పత్రిక కథనాలపై విచారణ జరపాలి
-ప్రభుత్వ ఒత్తిడితోనే విచారణకు పలిచారు
-పోలీసులకు సహకరిస్తా : మన్నే క్రిశాంత్

రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లో విచారణ అనంతరం బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ మిడియాతో మాట్లాడుతూ...మిస్ ఇంగ్లాడ్ పై కొందరు వ్యక్తులు అసభ్యకరంగా ప్రవర్తించారని తనని వేశ్యగా చూశారని ఇంగ్లాండ్ మిస్స్ ఇండియా మీడియాలలో తెలిపిందని పలు పత్రికలలో ఈ కథనాలు ప్రచురమయ్యాయని వాటినే నేను ట్విట్ చేయడం జరిగిందని కొత్త చేసిందేమి లేదని తెలిపారు.ఈ కథనాలపై విచారణ జరపాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలనీ ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం పరువు పోతుందన్న ఉద్దేశంతో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగిందని మిస్ ఇంగ్లాండ్ కామెంట్స్ పై ప్రభుత్వం స్పందించలేదు కానీ నేను పెట్టిన పోస్ట్ పై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అక్రమ కేసులు పెట్టిందన్నారు. కంప్లైంట్ చేసిన రాజేంద్రనగర్‌కి చెందిన ఫహీం ఖురేషి ఒక్కప్పుడు కెబుల్ ఆపరేటర్ అన్ని ఇప్పుడు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అన్ని కొన్ని కోట్ల ఎదిగాడని అన్నారు.అన్ని కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయే చెప్పాలన్నారు.ఫహీం ఖురేషి సీఎం సన్నిహితుడు కాబ్బటే ఆయన ఒత్తిడితోనే పోలీసులు విచారణ పిలిచారని పోలీసుల విచారణకు సహకరిస్తానని క్రిశాంక్ తెలిపారు.రాజేంద్రనగర్ జరిగిన డబల్ మర్డర్ కేసులో బిజిగా ఉన్న పోలీసులు ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో సోషల్ మీడియా కేసులు విచారణ చేస్తున్నారని ఎవ్వరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎదుర్కొంటామని పేర్కొన్నారు.

బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

-డివిజన్-2 ముఖ్య నాయకులు సమావేశం

అత్తాపూర్ జూన్7,ప్రభాతవార్త :
దేశ అభివృద్ధి ప్రధాని నరేంద్రమోడీతోనే సాధ్యమని బిజెపి బలోపేతానికి నాయకులు కలిసికట్టుగా పని చేయాలని రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు.శనివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్-2లో ముఖ్యనాయకులు సమావేశం డివిజన్ ప్రెసిడెంట్ సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ ప్రబరి రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బిజెపి బలోపేతం కోసం డివిజన్ కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు.వివిధ మోర్చా కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.దేశ అభివృద్ధి ప్రధాని నరేంద్రమోడీతోనే సాధ్యమని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ప్రధాని మోడీ వచ్చాక దేశంలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు.బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లి కన్వీనర్ మల్లేష్ యాదవ్,పార్లమెంట్ కన్వీనర్ ఎస్సి.మోర్చా అధ్యక్షుడు జోగు రవి,ఓబిసి స్టేట్ ఎక్సిక్యూటివ్ మెంబర్ అడికె రాజు,వై.నర్సు రెడ్డి,అడికె మహేందర్,వల్లూరి శ్రీనివాస్,శ్రీను,గూడూరి అంజి,గోడుగు కొండల,బల్ల శ్రీను యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

త్యాగరాయ గానసభలో ముగిసిన పద్యనాటకోత్సవాలు

చిక్కడపల్లి, జూన్ 7 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని హనుమంతరావు కళావేదికలో గానసభ సొజన్యంతో ఆరాధన కల్చరల్ అసోసియేషన్ అధినేత లోకం కృష్ణయ్య నిర్వహణలో జరుగుతున్న 'పద్యనాటకోత్సవాల శనివారం ముగిసాయి. ఆఖరి రోజున పాండవోద్యోగము-పాండవుల ఉపప్లావ్య ఘట్టం' ప్రదర్శన జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం హాజరై నాటక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులను సత్కరించారు. ఈ నాటకంలో శ్రీకృష్ణుడిగా కుందుర్తి వెంకట కృష్ణ, ధర్మరాజుగా బి.నారాయణస్వామి, భీముడుగా ఎం.సాళ్వాచారి, అర్జునుడుగా మల్లాది వెంకటరమణ, నకులుడుగా రాసుల లింగమయ్య, సహదేవుడుగా మరదాపు రామ్మోమనరావు తమతమ పాత్రలను అద్భుతంగా నిర్వహించారు. కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, నాటకప్రియులు ఎన్.సాంబశివరావు, ప్రముఖ రచయిత రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : జగదీశ్వర్‌గౌడ్

హఫీజ్‌పేట్ ఈద్గాలో బక్రీద్ ప్రార్థనలలో పాల్గొన్న జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, జూన్ 7 ప్రభాతవార్త
ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. పవిత్రబక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్ ఈద్గా, మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానామెట్, భిక్షపతినగర్,సుభాష్‌చంద్రబోస్ నగర్ లలో నిర్వహించిన ప్రార్థనలలో జగదీశ్వర్‌గౌడ్ పాల్గొని ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అన్ని కులాలు, మతాలను సమాన భావంతో చూస్తున్న సెక్యూలర్ నాయకుడు సీయం రేవంత్‌రెడ్డి అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్ ఈద్గాలో ప్రభుత్వం తరపున నమాజ్ పూర్తిచేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్,సయ్యద్ తహెర్, లాలూపాటేల్, ముజీబ్,నుమాన్‌బీన్ సయ్యద్,ఎస్‌కే యూసుఫ్,సయ్యద్ పాషా,ఎండి యూసుఫ్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

గన్‌ఫౌండ్రి,జూన్ 7ప్రభాతవార్త: అమెరికాలోని డల్లాస్ పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి కెటిఆర్‌ను విమానాశ్రయంలో గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్ స్వాగతం పలికారు.తెల్లవారు జామున నగరానికి,చేరుకున్న కెటిఆర్‌కు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికారు.నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్షణ సహాయ శాఖ మంత్రి సంజయ్ సేథీని సన్మానించిన కార్పొరేటర్

బేగంబజార్,జూన్ 7ప్రభాతవార్త:
నగర పర్యటన నిమిత్తం వచ్చిన భారత దేశ రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథీన్ని జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈమేరకు కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథీన్ని శాలువ కప్పి సన్మానించారు.పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్ సంఘాలే ఉద్యమించాలి

-రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేంద్రబాబు, ఎంవి.నర్సింగరావు

చిక్కడపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:
రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ సర్కార్ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా మంచి సంప్రదాయం కాదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రాజేంద్రబాబు, ఎంవి.నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల జరిగిన రాష్ట్రమంత్రివర్గ సమావవేశంలో, అంతకుముందు జరిగిన మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల సంఘం కలిసి 50 గంటలు చర్చించినా పెన్షనర్ల సమస్యలు ఏవీ పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. జూన్ 6న తమ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగిందని, అందులో పాల్గొన్న రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రతినిధులందరూ అయిదు డి.ఏ.లు బకాయి ఉండగా ఒక డిఎ విడుదల చేయడం దారుణమన్నారు. ఉప ముఖ్యమంత్రి ప్రకటనలో పి.ఆర్ ప్రస్తావనే లేక పోవడం పెన్షనర్లను నిరాశలో ముంచిచన్నారు. హెల్త్ కార్డు, , నగదు రహిత చికిత్స విషయంలో స్పష్టత లోపించిందని, అందరికి

ప్రసంగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాజేంద్రబాబు, చిత్రంలో ప్రధాన కార్యదర్శి ఎంవి.నర్సింగరావు

ఒకేలా నెలకు రూ.500 కాకుండా రూ. 150, రూ.300, రూ.500గా, వారు తీసుకుంటున్న పెన్షన్ బట్టి మూడు గ్రూపులుగా విభజించి నెలవారీగా వసూలు చేసి, అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఖాతాలో ప్రతి నెలా జమచేసే విధంగా విధానాన్ని రూపకల్పన చేయాలని ఆరోగ్య శాఖా మంత్రికి వారు విజ్ఞప్తి చేశారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్ సంఘాలే ఉద్యమించాలని వారు హితవు పలికారు.

చేప ప్రసాదం కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు

చార్మినార్,జూన్ 7 ప్రభాతవార్త : చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా ముందు రోజు ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ దూద్‌బౌలిలోని బత్తిన గౌడ్ కుటుంబ సభ్యుల నివాసంలో శనివారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరిగింది. ఇంటిలో ఉన్న బావికి పూజలు నిర్వహించిన అనంతరం బావిలోని నీటితో చేప ప్రసాదాన్ని తయారు చేయటం ఆనవాయితి అని బత్తిని గౌడ్ కుటుంబ సభ్యులు తెలిపారు.కాగా శనివారం పాతబస్తీ దూద్‌బౌలిలోని బత్తిని గౌడ్ సోదరుల ఇంటిలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో బత్తిని గౌడ్ కుటుంబ సభ్యులు,బంధువులు,తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,బత్తిని గౌరి శంకర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం

శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలోల పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేటషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్

ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేప ప్రసాదం కోసం వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు.

అమెరికా తానా ప్రపంచసభలకు ధర్మారావు

చిక్కడపల్లి, జూన్ 7 ప్రభాతవార్త: ప్రపంచ అగ్ర తెలుగు సాంస్కృతిక, సేవా సంస్థ తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) ఆధ్వర్యంలో జరగబోయే 24 వ ద్వైవార్షిక ప్రపంచ సభలకు దేశ విదేశాల్లో తెలుగు భాషా,సాహిత్య సాంస్కృతిక,కళా, సినీ రంగాలకు సేవలందిస్తున్న, సమీకృత అంతర్జాతీయ సాంస్కృతిక సారస్వత సంఘం (ఇట్‌క్లా) అధ్యక్షుడు సంస్కృతిరత్న, కె.ధర్మారావుకు ఆహ్వానం అందుకున్నారు. శుక్రవారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇట్‌క్లా గౌరవ అధ్యక్షుడు, దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణతో కలిసి వివరాలు వెల్లడించారు. స్వర్ణోత్సవ సభలకు ముందు జరుగుతున్న ఈ సభ ను అంగరంగ వైభవం గా నిర్వహిస్తున్న సభకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారితో పాటు వివిధ రంగాల తెలుగు ప్రముఖులు, ఇరు తెలుగు రాష్ట్రాల రాజకీయ అధినేతలు, సినీ ప్రముఖులు,సాహిత్య సాంస్కృతిక కళా కోవిదులు తో సహా, దాదాపు పదివేల మంది ప్రేక్షకుల నడుమ , ఉత్సాహ భరిత మైన,ఉత్కృష్టమైన కార్యక్రమాలుంటాయన్నారు. తనకు ఆహ్వానం పంపినందుకు తానా కాన్ఫరెన్స్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల,కో ఆర్డినేటర్ ఉదయ కుమార్ చాపలమడుగుకు ధన్యవాదాలు తెలిపారు. 2005 లో డెట్రాయిట్‌లో జరిగిన తానా సభల్లో పాల్గొనడం జరిగిందన్నారు.

**ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన

కొత్తగొల్ల చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకులు

కెపిఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌కు సన్మానం

సదాశివపేట, జూన్ 7, ప్రభాతవార్త: పట్టణ శివారులోని ఎంఆర్ఎఫ్ కర్మాగారంలో ఇటీవల జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన కొత్తగొల్ల చంద్రశేఖర్‌ను శనివారం కురుమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పెద్దాపురంలోని పట్నం హైవే హోటల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ కురుమ ఆధ్వర్యంలో నాయకులు చంద్రశేఖర్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బూరుగడ్డ నాగేష్ కురుమ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనులు చేసే చంద్రశేఖర్ మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ఓబీసీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు తాటిపల్లి పాండు కురుమ, జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు కల్వగడ్డ మల్లన్న కురుమ గ్రామ సర్పంచుల ఐక్యవేదిక రారష్ట్ర అధ్యక్షులు, మాజీ సర్పంచ్ అందోల్ కృష్ణ కురుమ, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ పెద్దగొల్ల నగేష్ కురుమ, బీసీ యువత జిల్లా అధ్యక్షులు గోరుగంటి రమేష్ కురుమ,కార్మిక యూనియన్ ఉపాధ్యక్షులు విఠల్‌కురుమ, యూనియన్ నాయకులు కిరణ్, కోడూరు శ్రీశైలం, కురుమ యువత మండల అధ్యక్షులు సంగమేశ్వర్ కురుమ, నాయకులు హస్నాబాద్ మల్లేశం, కాశీపురం ఆంజనేయులు, తొగర్‌పల్లి రాజు, కోడూరి మధు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గోసాయిపల్లికి బీటీ రోడ్డు పనులు ప్రారంభం

మాట్లాడుతున్న గోసాయిపల్లి గ్రామస్థులు

సిర్గాపూర్, జూన్ 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని గోసాయిపల్లికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో బీటి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమైనట్లు గ్రామానికి చెందిన యువ నాయకులు నరేందర్ తెలిపారు. శనివారం గ్రామస్థులతో కలిసి ఆయన మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల సందర్భంగా సంజీవరెడ్డి చేసిన హామీ మేరకు గ్రామానికి రోడ్డు నిర్మిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

వాసర్‌లో ఉపాధి హామీపై గ్రామసభ

వాసర్‌లో ఉపాధి హామి పథకంలో గ్రామ సభ దృశ్యం

సిర్గాపూర్, జూన్ 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని వాసర్ గ్రామంలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంపై గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామి పథకంలో చేపట్టిన పనులు, నిధులు ఖర్చుల వివరాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ రాజు, డిఆర్‌పిలు తనఖీ నివేదికను వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధి హామి ఏపిఓ బస్వరాజ్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

గవ్వలపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న నర్సి రెడ్డి

చిన్నశంకరంపేట, జూన్ 7,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, సౌకర్యాలను మెరుగుపర్చాలని పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ప్రచార జాత రెండో విడుత ప్రచార రథం మండల పరిధి గవ్వలపల్లి చౌరస్తాలో టీఎస్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యా విధానంలో మార్పులు రావాలని, ప్రవేటు విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని, ప్రవేటు పాఠశాల, కళాశాలలో ఫీజులను నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సంవత్సరానికి ఒకసారి ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతుంటే మధ్యతరగతి కుటుంబాలు చితికిపోతున్నాయన్నారు.కార్యక్రమంలో టీపీఎస్‌యూ ఉపాధ్యక్షురాలు మంగ, దణమూర్తి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టీ లక్ష్మారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మారావు, ఉపాధ్యక్షులు కవిత, భీమ్లా నాయక్, సుధాకర్, కనకరాజు, యేసయ్య, భూషణం, శ్రీనివాస్, డాక్య, వాసురం, కేవిఆర్ నాయుడు, యాదయ్య, నర్సింలు, గణేష్, ప్రభాకర్, ప్రేమ్ కుమార్ తదితరులున్నారు.

ఖమ్మంపల్లిలో తీరిన మంచి నీటి సమస్య

మునిపల్లి, జూన్ 7(ప్రభాతవార్త): రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో నీటి సమస్య తీరిందని మునిపల్లి మండలం ఖమ్మంపలి గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. శనివారం గ్రామంలోని ఎస్సీ కాలనీ, సౌందర్య సిమెంట్ చర్చి ప్రాంతాలలో బోర్లు వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగమేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి దామోదర్ రాజనర్సింహ గ్రామంలో రెండు బోర్లు వేసి మంచి నీటి సమస్య తీర్చారన్నారు. గ్రామాభివృద్ధికి మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టడం హర్షనీయమన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్డుపటేల్, మల్లన్న, నర్సిములు, వెంకటేశం రాములు, ప్రశాంత్, ఇనాయత్‌ఖాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

మండల విద్యాధికారి పుష్పవేణి

చిన్నశంకరంపేట,జూన్ 7,ప్రభాతవార్త: ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని మండల విద్యాధికారి పుష్పవేణి అన్నారు. శనివారం మండల చిన్నశంకరపంఏట మండలంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ బడిబాట ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎంతమో మాట్లాడుతూ విద్యార్థుల తల్లిండ్రులు లక్షలు వెచ్చించి ప్రవేటు పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించి ఆర్థిక ఇబ్బందులకు గురికావోద్దని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మంచి విద్యాబోధనను పొందాలని సూచించారు.



సదాశివపేట ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

తడ్కల్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



జహీరాబాద్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

దామరకుంటలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



చందంపేటలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

సంగారెడ్డి ఈద్గాలో హాజరైన ముస్లింలు

భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండగ

హత్నూర ఈద్గాలో హాజరైన ముస్లింలు

సదాశివపేట, జూన్ 7 ప్రభాతవార్త : పట్టణంలోని ఈద్గావద్ద ముస్లింలు బక్రీద్ పండగను పురస్కరించుకుని శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్దకు చేరుకుని ప్రార్థనలుచేసి పండగ శుభాకాంక్షలు తెలు పుకున్నారు. సదాశివపేటలోని పాత, కొత్త ఈద్గాలను జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ పరిశీలించారు. బక్రీద్ పండగను పురస్కరించుకుని బందోబస్తును నిర్వహించాలని పోలీసుఅధికారులకు ఎస్పి ఆదేశించారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఎమ్మెల్యే చింత ప్రబాకర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

ముస్లింలకు ఆదర్శరెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు

రామచంద్రాపురం, జూన్ 7 ప్రభాతవార్త : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం బిఆర్ఎస్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్యకురుమ, కరికె సత్యనారాయణ, మైనార్టీ అధ్యక్షులు అజీముద్దీన్, నాయకులు కుతుబుద్దీన్ నర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, జంగయ్యయాదవ్, పాటి సత్య నారాయణ, దేవేందర్, చారి పాల్గొన్నారు.

కంగ్టి మండలంలో...

కంగ్టి, జూన్ 7, ప్రభాతవార్త: బక్రీద్ పండగను శనివారం ముస్లింలు కంగ్టితోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.నూతన వస్త్రాలు ధరించి గ్రామ శివారులోని ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఈద్‌ముబాకర్ తెలుపుకున్నారు.

మనూర్ మండలంలో...

మనూర్, జూన్ 7, ప్రభాతవార్త: బక్రీద్ పండగను శనివారం ముస్లింలు మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబాకర్ తెలుపుకున్నారు.

మునిపల్లి మండలంలో...

మునిపల్లి, జూన్ 7(ప్రభాతవార్త): త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను మునిపల్లి మండలంలో శని వారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మునిపల్లి, ఖమ్మంపల్లి, కంకోల్, బుధేరా, బోడపల్లి, హైద్లాపూర్, గోప్లారం, ఇబ్రహింపూర్, తాటిపల్లి, పెద్దచెల్మెడ, బుస్సారెడ్డిపల్లి, పెద్దలోడి, అంతారం, లింగంపల్లి, మేళాసంగెం, మగ్దుంపల్లి, అల్లాపూర్, తక్కెడపల్లి, మల్లికార్జునపల్లి, చిన్నచెల్మెడ, గార్లపల్లి గ్రామాల్లో ఉదయమే ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కులమతాలకతీతంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ముస్లింలకు మాజీ మంత్రి శుభాకాంక్షలు...

జహీరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో శనివారం బక్రీదపండగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్‌లోని ఈద్గా వద్ద ముస్లింలు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ పాల్గొని ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, నాయకులు హుగ్గెల్లి రాములు, ఖాజా, యొయిజ్, యూసుఫ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నయబ్ వెంచర్‌లో...

నదాశివపేట, జూన్ 7, ప్రభాతవార్త: పట్టణ శివారులోని ఎంఆర్ఎఫ్ కర్మాగారం వద్ద నయబ్ వెంచర్‌లో మజీద్ అన్వర్ సాహీలో బక్రీద్ వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వేడుకలకు ముఖ్య అతిథిగా నయాబు గ్రూప్ సంస్థ ఫౌండర్ డాక్టర్ అల్వాజీ ఎండి వాజిద్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో కలీం, పజిల్, వజాహిద్, కిజర్, నసిరి మౌలానా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నాగల్‌గిద్ద మండలంలో...

నాగల్‌గిద్ద, జూన్ 7, ప్రభాతవార్త: మండలంలో శనివారం ముస్లింలు బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల శివారులోని ఈద్గాలకు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుసుకున్నారు.

సిర్గాపూర్‌లో...

సిర్గాపూర్, జూన్ 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బక్రీద్ పండగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి గ్రామాల శివారులోని ఈద్గాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుపు కున్నారు. పండగ ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

మర్కుక్ మండలంలో...

మర్కుక్, జూన్ 7 (ప్రభాతవార్త): బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ముస్లింలు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతన దుస్తులు ధరించి ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దామరకుంట మైనార్టీ ప్రధాన కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతూ త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశమన్నారు.

చిన్నశంకరంపేట మండలంలో...

చిన్నశంకరంపేట, జూన్ 7,ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాల వద్ద, మసీదుల వద్ద మత పెద్దల బోదనలు విన్నారు.అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సంగారెడ్డిలో...

సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 7, ప్రభాతవార్త : సంగారెడ్డి జిల్లాలో బక్రీద్ పండుగను ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని ఆయా మస్జీద్‌లతోపాటు, ఈద్గాలో నమాజ్ ను ఆచరించారు.పట్టణానికి చెందిన ముస్లింలు ఈద్గాకు పెద్ద సంఖ్యలో చేరుకొని పండుగ నమాజును పూర్తి చేశారు. అంతకు ముందు మత పెద్దలు మాట్లాడుతూ పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు.నమాజ్ అనంతరం చిన్నవారు పెద్ద వారు అందరూ ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

హత్నూర మండలంలో...

హత్నూర జూన్ 7, ప్రభాతవార్త: హత్నూర మండలంలో శనివారం బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు మండలం పరిధిలోని హత్నూర, దౌల్తాబాద్, కాసాల, గోవిందరాజుపల్లి చింతలచెరువు, గుండ్ల మామునూర్, రెడ్డిఖానాపూర్ మంగాపూర్ తదితర గ్రామాలలోని ఈద్గాలలో ముస్లింలు హాజరై పండుగ నమాజ్‌ను పూర్తి చేశారు. ఒకరికి మరొకరు పండుగ శుభాకాంక్షలు. తెలుపుకున్నారు. హత్నూర, దౌల్తాబాద్‌లలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎంఆర్‌పిఎస్ 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

ఎంఎస్‌పి జాతీయ నాయకులు మంద కుమార్‌మాదిగ

సిద్దిపేట రూరల్, జూన్ 7,ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని జూలై 7న గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహిద్దామని ఎంఎస్‌పి జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జి మంద కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఆదేశాలలో జిల్లాలోని అన్ని మండలాల, గ్రామాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణంకై కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. నెలరోజులపాటు అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణమే లక్ష్యంగా పనిచేద్దామన్నారు. నూతన కమిటీల ఏర్పాటుతో ఒక సైన్యంలా మంద కృష్ణమాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుదామన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు బొచ్చు తిరుపతి, మల్లిగారి యాదగిరి, జేపీ లత, పెర్క పరశురాం, మైసరాములు,చింతకింది పరశురాములు, ప్రేమలత, లక్ష్మణ్, రమేష్, భాస్కర్, రాజు, మహేష్, కిషన్, స్వామి, శాంతి కుమార్, చంద్రశేఖర్, రంగరాజన్, రవీందర్, బాలయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కుమార్ మాదిగ

ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

హుస్నాబాద్ టౌన్/అక్కన్నపేట, జూన్ 7, ప్రభాతవార్త : అక్కన్నపేట (హుస్నాబాద్) గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్ సీట్ల భర్తీకి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆర్ మమత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఇంటర్ ఎంపిసి గ్రూపులో ఎస్టీ కేటరగిలో 25, బైపిసిలో 15 సీట్లు ఖాళీగాఉన్నాయని పదవ తరగతి పూర్తి చేసుకుని ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 16వ తేదీలోపు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో కళాశాలలో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాల కోసం 9640546859కు సంప్రదించాలన్నారు.

శేరిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

చిన్నశంకరంపేట(నార్సింగి),జూన్ 7,ప్రభాతవార్త: మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో మెడి సిటీ హాస్పిటల్, మేధ్సల్ వారి సహకారంతో తాజా మాజీ సర్పంచ్ చేప్యాల మల్లేశం, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మాజీ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 100 మంది గ్రామస్తులకు పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో కంటి చూపు, ముక్కు, బీజం కుట్టు, బీపీ, షుగర్ లకు పరీక్షలు జరిపి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఎమ్‌ఆర్ఐ స్కానింగ్, ఆపరేషన్ కోసం సోమవారం మెడి సిటీ హాస్పిటల్ కు చేరుకోవడానికి బస్సును ఏర్పాటు చేశారు. ఇతర పరీక్షలు, ఆపరేషన్లు అవసరం ఉన్నవారు ఏర్పాటు చేసిన బస్సులో మెడి సిటీ ఆసుపత్రికి రావాలని సూచించారు. ఆసుపత్రిలో ఉచితంగా టెస్టు లు, అవసరమైతే శస్త్ర చికిత్స ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్ల కృష్ణ గౌడ్, మెడి సిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్, సునీల్, సాహితి, సాయిరాజ్, నేహా, ఇంచార్జి సంజయ్ బాబు ఎగ్జిక్యూటివ్ లు నాగార్జున, రాకేష్, సాయికుమార్, ఫార్మాసిస్ట్ దీక్ష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

విగ్రహాల ప్రతిష్టాపనలో పాలొన్న ఎమ్మెల్సీ దంపతులు

రామచంద్రాపురం, జూన్ 7, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్‌లో కొలువున్న శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీభవాని కోటి ఆర్దివ పంచముఖ స్పటిక లింగమేశ్వరస్వామి ప్రతిష్ట మహోత్సవంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ధర్మపత్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరితో కలిసి పాల్గొని ఆలయంలో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఎమ్మెల్సీ దంపతులను ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా సన్మానించారు.

విగ్రహ ప్రతిష్టాపనలో ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, జూన్ 7, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్‌లో కొలువున్న శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో తొగుట పీఠాధిపతి మాధవానంద సర్వస్వతి మహారాజ్ నేత్రుత్వంలో కొనసాగిన శివ పంచాయాతన, శ్రీశైనైశ్వ., నాగ విగ్రహ దేవతల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య కురుమ తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పైవేట్ వద్దు.. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

టేక్మాల్, జూన్ 7,ప్రభాతవార్త: మండల పరిధిలోని ధనూర గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామంలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉచిత టెస్ట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్‌తో పాటు ఈసారి ప్రభుత్వం నోట్ బుక్స్ ఇస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్ శ్రీనివాస్, నారాయణ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

గుమ్మడిదలలో బడిబాట

గుమ్మడిదల జూన్ 7(ప్రభాతవార్త) : మండలకేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగుతోంది. గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు పర్యటించి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే నాణ్యమైన విద్యా అవకాశాలను వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణం పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. మౌలికవసతుల కల్పనకు తమ ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ టీచర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి ప్రపత్తులతో ముగిసిన విగ్రహాల ప్రతిష్టాపన

ఆలయాన్ని దర్శించుకున్న ఎంపి, మాజీ మంత్రి, మహోర్నులు

మెటల్‌కుంట ఆంజనేయస్వామి ఆలయంలో ఎంపి, మాజీ మంత్రులను సన్మానిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, జూన్ 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో మూడురోజులు ఆంజనేస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలను పురస్కరించుకుని మూడు రోజులు పండగ వాతావరణం నెలకొంది. గ్రామానికి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకురావడం, బోనాల ఊరేగింపు, సప్తహా భజనలు, పూజలతో సందడి నెలకొంది. గ్రామం నుంచి అత్తారింటికి వెళ్లిన గ్రామ ఆడపడుచులు కుటుంబ సభ్యులతో పుట్టింటికి చేరుకోవడంతో గ్రామంలో సందడిగా మారింది. ఈ నెల 5వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు ముగింపు రోజైన శనివారం ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన పూజలు వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా కనుల పండువగా పూర్తయ్యాయి.పూజా కార్యక్రమాలకు జగద్గురువు జగదీశ్వరిమాత, ఎంపి సురేష్ కుమార్ శెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్లు సిద్దలింగయ్యస్వామి, జగన్నాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, నరేష్‌గౌడ్, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, జహీరాబాద్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు జీవన్‌రెడ్డి, ప్రేమ్‌రాథోడ్ తదితరులు హాజరు కాగా జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బేలూరు పాండురంగారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, హనుమాన్ ఆలయ కమిటి బాధ్యుల ఆధ్వర్యంలో ఆలయానికి చేరుకున్న ప్రముఖులను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కర్ణాటకలోని బీదర్ పట్టణానికి చెందిన శివకుమార్ పాంచల్ ఆధ్వర్యంలో సంగీచ కచేరి నిర్వహించారు.

విగ్రాల ప్రతిష్టాపనలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు..

న్యాల్‌కల్, జూన్ 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో హనుమాన్ ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు హాజ

సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపించుకుంటున్న భక్తులు

భక్తులతో కిటకిటలాడిన నాచగిరి క్షేత్రం

-సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపించుకున్న భక్తులు

వర్గల్, జూన్ 7 (ప్రభాతవార్త): మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి క్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేసవి సెలవులు ముగియనుండడంతో జంట నగరాలతోపాటు వివిధప్రాంతాల నుండి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు 54 జంటలు, స్వామివారి నిత్య కళ్యాణాలు 9 జంటలు, స్వామివారి నిజాభిషేకాలు 9 జంటలు నిర్వహించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.విజయరామారావు తెలిపారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్‌లు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఆటపాటలతో అట్టహాసంగా బడిబాట కార్యక్రమం

బడిబాట నిర్వహిస్తున్న దృశ్యం

దుబ్బాక, జూన్ 7, ప్రభాతవార్త: బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం చిన్ననిజాంపేట గ్రామంలో హెచ్ఎం నీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఈవో అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆటపాటలతో ప్రచార కార్యక్రమాన్ని ఆట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎటిఎంల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలి

కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్

సిద్దిపేట రూరల్, జూన్ 7,ప్రభాతవార్త : ఏటీఎంల వద్ద రైతులు, సామాన్య ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకు అకౌంట్,ఏటీఎం పిన్ సమాచారం ఎవరికి ఇవ్వొద్దని ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాదగోని చక్రధర్‌గౌడ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత నెల 24న సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన రైతు పయ్యావుల ఎల్లయ్య వద్ద అమ్మిన డబ్బులను విత్ డ్రా చేసుకోవడానికి అక్కడే ఉన్న దొంగ రైతు దృష్టి మరల్చి ఏటీఎం కార్డు మార్చి ఇచ్చి రూ.1.46,000 విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. పోలీసుకు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ మేరకు రైతు ఎల్లయ్య తనకు జరిగిన మోసాన్ని వివరించారని తగిన సహాయం అందించడంతో పాటు న్యాయం జరిగేలా మాస్తానని భరోసా ఇచ్చారు.

123వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

గుమ్మడిదల జూన్ 7(ప్రభాతవార్త) : మండల పరిధిలోని ప్యారానగర్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా గ్రామస్తులు చేస్తున్న నిరవధిక దీక్షలు శనివారినికి 123వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా గ్రామ జేఏసీ సభ్యులు మాట్లాడుతూ.. అడవి తల్లి ముద్దు డంపింగ్ యార్డ్ వద్దు అంటూ నినాదాలు చేస్తూ దీక్షలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చని అడవి తల్లి ఒడిలో కంపయార్డును ఏర్పాటు చేయడం పట్ల రైతు సంఘాలు, మహిళలు, ప్రజలు వద్దంటున్నారని గుర్తు చేశారు. కానీ డంపింగ్ యార్డ్ను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన మా రైతాంగం ఒపిక నశిస్తే పరిస్థితులు మరొకరకంగా ఉంటాయన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తొలగిస్తున్నట్లు ప్రకటన చేయకపోతే త్వరలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

పేదల మనిషి వేల్పుల బాలమల్లు

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

బాలమల్లు చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

హుస్నాబాద్ టౌన్, జూన్ 8, ప్రభాతవార్త : పేదల మనిషి వేల్పుల బాలమల్లు అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని అణభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో బాలమల్లు వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాలమల్లు కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో పేద కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండే తెలంగాణ సాయుధ పోరాటవీరులు, మహ్మదాపూర్ మృతులు అణభేరి ప్రభాకర్‌రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డిల పోరాట చరిత్రల స్ఫూర్తితో అప్పటి శాసనసభ్యులు దేశిని చిన్నమల్లయ్య, చాడ వెంకటరెడ్డిల ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై పార్టీలో చేరి దళిత హక్కుల పోరాట సమితి, వ్యవసాయ కార్మిక సంఘాలలో పని చేయడంతో పాటు గౌరవెల్లి ప్రాజెక్టు మంజూరు కోసం చాడ వెంకటరెడ్డితో ఉద్యమాలు నిర్వహించారని గుర్తుచేశారు. పేదల కోసం ప్రాణం పోయే వరకు జీవించిన గొప్ప వ్యక్తి మరణించడం బాధాకరమైన విషయమన్నారు. నేటి యువత బాలమల్లు ఆశయాల సాధనకు పాటుపాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుదర్శనచారి, జనగాం రాజ్ కుమార్, గూడ పద్మ, కుమారస్వామి, కనుకస్వామి, జమున, బాలమల్లు కుమారుడు చంద్రశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం

పావన్నపేట, జూన్ 7, ప్రభాతవార్త : ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బిజెపి మండలాధ్యక్షుడు వడ్ల సంతోషిచారీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలన సందర్భంగా శనివారం కొత్తపల్లిలో కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాధాన్యాన్ని కార్యకర్తలకు వివరించారు. కేంద్రపథకాలను ప్రజలకు తెలిసేలా వివరించాలన్నారు. నాయకులు సుధాకర్, ఇమ్మాన్యూయెల్, చంద్రయ్య, బాగేశ్, నాగ భూషణం, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్ చారి

మూడునెలల బియ్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

దోమ. జూన్ 7, ప్రభాతవార్త:

ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న మూడునెలల బియ్యాన్ని అందరూ సద్వినియోగించుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం దోమ మండలకేంద్రములోని రేషన్‌షాప్‌లో గ్రామస్థులకు రేషన్‌బియ్యాన్ని అందజేశారు. ఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులో పేర్లు ఉన్న లబ్దిదారులకు ప్రతి నెల ఒక్కొక్కరికి6కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మూడునెలల బియ్యాన్ని వర్షాకాలం సందర్భముగా రేషన్‌షాప్‌లో ఒకేసారి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందించిన బియ్యాన్ని లబ్దిదారులందరూ చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు. పేదవారికి అందిస్తున్న సన్న బియ్యం నాణ్యతతో ఉన్నవి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దోమ మండల కేంద్రములోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు విజయ కుమార్‌రెడ్డి, బంగ్లయాదయ్యగౌడ్, దోమ మాజీ సర్పంచ్ మాలిరాంచంద్రారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, గిర్నిగోస్, దోమ ఎస్ఐ ఆనంద్‌కుమార్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మున్నూరు వెంకట్‌రాములు, ముస్లింలు పాల్గొన్నారు.

బియ్యాన్ని అందిస్తున్న టి.రాంమోహన్‌రెడ్డి

గ్రామాల్లో పిచ్చిమొక్కలను తొలగించాలి

-పరిసరాల పరిశుభ్రత పాటించాలి
-కల్తీ కల్లును నివారించాలి

మైతాబ్‌ఖాన్‌గూడలో ఇళ్ళ మధ్య పెరిగిన పిచ్చిమొక్కలు

నవాబుపేట, జూన్ 7, ప్రభాతవార్త:

వర్షాకాలంలో తొలకరివర్షాలకు ఇళ్ళమధ్య విరివిగా పిచ్చిమొక్కలు పెరుగుతాయి. వాటిల్లో విషసర్పాలు పొంచి ఉండటానికి ఆస్కారం ఉంటుంది.గతంలో పిచ్చిమొక్కలను తొలగించే తరుణంలో పాము కాటుకుగురై వ్యక్తులు మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. పచ్చటి పిచ్చిమొక్కల్లో అదే రంగులో ఉండే విషసర్పాలు ఉంటాయని, అవి అత్యంత విషపూరితమైనవని ఆయాగ్రామాలవారు తెలిపారు. ఈనేపథ్యంలోనే విధిగా పిచ్చిమొక్కలను తొలగించాలని వారు భావిస్తున్నారు. చిన్న పిల్లలు ఇళ్ళ మధ్యనే ఆడుకోవడం రివాజని పిచ్చిమొక్కలు లేకుండా చర్యలు తీసుకోవడం మంచిదని లేని పక్షంలో ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని వారన్నారు. పిచ్చిమొక్కలు తొలగించే సమయంలో కూడా తగినజాగ్రతలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నేరుగా చేతులతో కాకుండా పనిముట్లతో తొలగించాలని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల వద్ద, ఆలయ ప్రాంగణాల వద్ద, నీటి కుళాయి వద్ద, గ్రామాల్లో అంతర్గత రోడ్లకు ఇరువైపుల, ఖాళీస్థలాల్లో విరివిగా పిచ్చిమొక్కలు పెరుగుతాయని వాటిని త్వరగతిన తొలగించి ప్రమాదాలను నివారించాలని పరిశీలకులు సూచిస్తున్నారు. అదేవిధంగా పాడుపడిన ఇళ్ళల్లో కూడా విషసర్పాలు ఉండే ప్రమాదం కూడా ఉందని అలాంటి వాటిని కూడా తొలగించాల్సిన అవసరం ఉన్నదని భావిస్తున్నారు. అంటువ్యాధుల నివారణ చర్యలు తీసుకోవాలి వర్షాకాలంలో గ్రామాల్లో అంటువ్యాదులు ప్రబలే ప్రమాదం ఉంటుందని ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రతలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వర్షపు నీరు నిలిచి ఈగలకు, దోమలకు ఆవాసాలుగా మారి వాటి సంఖ్య పెరిగి ఇళ్ళలోకి చొరబడి ఆహారాన్ని కలుషితం చేయడం దీంతో డయేరియా లాంటి జబ్బుల పాలిట పడి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా ముందస్తుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నీరు నిలువకుండా చర్యలు తీసుకోవడం, బ్లీచింగ్ పొడరు చల్లడం, తాగునీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి చర్యలు తీసుకోడం లాంటి చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా మంచినీటి భాండాగారాలను ఎప్పటికప్పుడు శుభ్రంచేయించాలి, మురుగునీటి కాల్వలను శుభ్రం చేయించాలి విధిగా బ్లీచింగ్ పొడరు చల్లాలి. గ్రామాల్లో పాలకవర్గం లేకపోవడంతో పూర్తిగా ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ఈవిషయంలో కూడా సంబంధిత అధికారులు ముందస్తుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు.

సామాజిక సమానత్వం ఎమ్మార్పిఎస్ ప్రధాన లక్ష్యం

-రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పిఎస్ విస్తృతస్థాయి సమావేశం
-అంబేద్కర్ మిగిల్చిన ప్రతి సమస్యపై ఎమ్మార్పిఎస్ పోరాటం చేస్తుంది
-ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి రాగళ్ల ఉపేందర్‌మాదిగ

మొయినాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:

ఉమ్మడి రాష్ట్రంలో పుట్టి దేశవ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు నడిపించి, దళితుల్లో మాదిగ, మాదిగ ఉపకులాలకు సమాన వాటా దక్కాలని మూడు దశాబ్దాలుగా ఉద్యమించి, ఎస్సీలో ప్రతి ఒక్కరికి వారి జనాభాదశ ప్రకారం వాటా దక్కాలని పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు చేసి చివరకు ఎస్సి, రిజర్వేషన్‌లలో సమాన వాటా తెచ్చింది ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద క్రిష్ణమాదిగ, ఎమ్మార్పిఎస్ అని రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి రాగళ్ల ఉపేందర్‌మాదిగ అన్నారు. శనివారం మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ రెవెన్యూలో ఎమ్మార్పిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు కొండిగారి మహేందర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహామాదిగ పర్యవేక్షణలో ఎంఎస్ఎస్ గార్డెన్‌లో ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మార్పిఎస్ నాయకులు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్, ఎస్సీ, వర్గీకరణ కోసం ఉద్భవించినప్పటికీ, సమాజంలో, అంటరానితనం, పెత్తందారుల పై ఉద్యమించడమే కాకుండా, సమాజంలో అన్ని, ఎస్సి, ఎస్టి, బిసి కులాలకు, అదేవిధంగా అగ్రవర్ణాల్లో ఉన్న ప్రతి పేదవాడి పక్షాన, అల్పసంఖ్య కలిగిన ప్రతికులాన్ని ఇతర కులాలు ఇబ్బందులకు గురిచేసినా, వారి పక్షాన నిలబడి, కొట్లాడింది, ఎమ్మార్పిఎస్ అని గుర్తుచేశారు, నాడు వికలాంగుల, వితంతువుల పెన్షన్‌ల కొరకు అలుపెరగని పోరాటం మంద క్రిష్ణమాదిగ, ఎమ్మార్పిఎస్ చేసిందని, గుర్తుచేశారు. వాటి ఫలితం నేడు 2వేల పెన్షన్లు తీసుకుంటున్న ప్రతి రూపాయిపై ఎమ్మార్పిఎస్ పోరాట గుర్తులు చెదరని ముద్ర అన్నారు.ప్రస్తుతం ఎమ్మార్పిఎస్ ప్రధాన ఎజెండాగా, సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమా నతలను నిర్మూలించి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పిఎస్ ఆశయంగా ముందుకు సాగుతుం దన్నారు, సమాజ మద్దతుతో సుదీర్ఘకాలం పాటు ఉద్యమంనడిపి విజయం సాధించగా ఇక సమాజం లోని అన్నివర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధ తతో నిలబడుదాం అన్నారు. అంబేద్కర్ ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మార్పిఎస్ మే 31న ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని తెలిపారు. దేశంలో ఎన్నో ఉద్యమాలు పుట్టుకొచ్చినప్పటికీ విజయాలు సాధించింది కొన్ని మాత్రమే అని ఎమ్మార్పిఎస్ ప్రతి ఉద్యమం విజయం సాధించిందన్నారు. కార్యాక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబుమాదిగ, క్యాశరం శంకర్ రావుమాదిగ, శ్యామలేటి గణేష్‌మాదిగ, కడిగళ్ళ ప్రవీణ్‌మాదిగ, బ్యాతల శివశంకర్‌మాదిగ, నాని, భానుప్రసాద్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సింగదాసరి నరేష్‌మాదిగ, రాజశేఖర్‌మాదిగ, ఆనంద్‌మాదిగ, తుడుం శ్రీనివాస్‌మాదిగ, కొండిగారి మహేందర్‌మాదిగ, రమేష్‌మాదిగ, నరసింహామాదిగ, సుధాకర్‌మాదిగ, నర్సింగ్‌రావుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి శిక్షణకు సిద్ధమవుతున్న ఠాగూర్ పాఠశాల

-ఠాగూర్ పాఠశాలలో ఎన్‌సిసి నిర్వహణకు అనుమతి
-తెలుగు రాష్ట్రాల డైరెక్టరేట్ నుండి ఉత్తర్వులు

షాద్‌నగర్, జూన్ 7, ప్రభాతవార్త:

షాద్‌నగర్ పట్టణంలోని ఠాగూర్ ఉన్నత పాఠశాల మరోఘనతను తనఖాతాలో వేసుకుంది. ఈ పాఠశాలలో ఎన్‌సిసికి అనుమతినిస్తూ సికింద్రాబాద్‌లోని ఎన్‌సిసి డైరెక్టరేట్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈవిద్యాసంవత్సరం నుండి దీనిని అమలు చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్‌కె రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చే నేషనల్ క్యాడెట్ అవకాశం పొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా మొదటి ప్రైవేటు పాఠశాల ఠాగూర్ అని పేర్కొన్నారు. ఈ ఏడాది 50మంది విద్యార్థులతో ఈ శిక్షణ ప్రారంభిస్తామని వివరించారు. భారత సాయుధ అంతర్భాగంగా ఉండే ఈ ఎన్‌సిసి శిక్షణ పొందిన విద్యార్థులకు వారి వారి స్థాయినిబట్టి ధృవపత్రాలు లభిస్తాయని, ఉద్యోగ అవకాశాల్లోనూ తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. మరోవైపు విద్యార్థులను దేశసేవ వైపు, సమాజ సేవ వైపు ఈ శిక్షణ నడిపిస్తుందని అన్నారు. ప్రభుత్వ అధికారులు చేసే ప్రతి ప్రయోజన కార్యక్రమానికి ఈ విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరి అవుతుందని అన్నారు. ఈశిక్షణద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవడంతోపాటు త్రివిధ దళాలలో రిజర్వేషన్ కూడా ఉంటుందన్నారు. ఈ అవకాశం తమ పాఠశాలకు రావడంపట్ల ప్రిన్సిపల్ ఎన్‌కె.రాజేంద్రప్రసాద్ సంతృప్తిని వ్యక్తంచేశారు. విద్యార్థులను క్రమ శిక్షణగా ముందుకు నడపడంలో కీలకపాత్ర పోషిస్తామని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర రైతుల పట్ల శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం

-పెత్తందార్ల కోసం, ఎస్సి, ఎస్టిల భూములపై ప్రభుత్వం కన్నెర
-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మొయినాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే పేదలపై కన్నెరచేసి ఇష్టానుసారంగా వారిని ఇబ్బందులకు గురిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఆరోపించారు. రాష్ట్రంలో రైతులపట్ల కాంగ్రెస్‌ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. శనివారం మాజీమంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మొయినాబాద్ మున్సిపాలిటీలోని ఎన్కే పల్లి గ్రామంలో ఉన్న సర్వే నెం 180లో గత 99 ఎకరాల 14గుంటల భూమిని సాగుచేస్తున్న రైతులను పరామర్శించి, ప్రభుత్వం వారి భూములను కాజేయడానికి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్కేపల్లి రైతుల భూములను గోశాలకు కేటాయించడం సరైనది కాదని, 75ఏళ్ళనుండి కాంగ్రెస్ ఇందిరమ్మ ఇచ్చిన భూముల్లో వ్యవసాయం చేస్తే జీవనం సాగిస్తున్న రైతులపై కేసులు, వారిని పంట పొలాలు దున్నకుండా అడ్డుపడం సరైనది కాదని, పొద్దున లేస్తే ఏమి లేకున్నా ఇందిరమ్మ పేరుచెప్పి, పబ్బం గడిపే కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇచ్చిన భూములను ఎలా గుంజుకుంటారని ప్రశ్నించారు, రాష్ట్రంలో అసలు రైతులు కాంగ్రెస్ పేరు వింటేనే వణుకుతున్న పరిస్థితి నెలకొందన్నారు, నాడు లగచర్లలో, ఎస్టీబిడ్డలు భూములు అవసరం లేకున్నా, పెట్టుబడిదారీ పేర్లతో కాజేయాలని మాస్తే తిరగబడ్డారని, వారిపై మాభూములు మాకు కావాలంటే కేసులు, జైల్లో పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, నిన్న 40 మంది రైతులమీద గద్వాల్లో ఇష్టం వచ్చినట్లు లాఠీచార్జీచేసి, జైల్లో పెట్టారు, అవసరంలేకుండా భూములను ఆక్యుపైచేస్తూ, రైతుప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు, ఇందిరమ్మపేరు చెప్పి, పేదలకు భూములు పంచుతాం, రైతులకు ఎన్నో ఏళ్ళుగా ఉన్న భూములకు పట్టాలిస్తాం అని నమ్మబలికి ఇప్పుడు అధికారంలోకి వచ్చి అవసరం లేకున్నా, పేదలు సాగుచేస్తున్న భూములను గుంజుకుంటున్న దుస్థితి ఎన్కేపల్లి, మొయినాబాద్ మండలంలో చోటుచేసుకుందన్నారు, గోశాలలకు మున్సిపాలిటీలో విలువైన భూములను కట్టబెట్టాల్సిన అవసరం ఏముందన్నారు. కోకాపేట్‌లో వేల కోట్ల కోసం, గోశాలను ఎన్కేపల్లికి తరలిస్తామని అది ఎస్సీ, ఎస్టీ, బీసీలు సాగుచేస్తున్న భూములపై పోలీసులను కాపలాపెట్టి పొలం దున్నుతున్న రైతులను పోలీస్‌స్టేషన్‌లకు తరలించడం ఇది రాక్షసత్వం అని అన్నారు. ఎన్కేపల్లి రైతులకు అండగా బిఆర్ఎస్ ఉంటుందని, ఏ ఒక్కరు అధైర్యపడొద్దని అన్నారు. మీభూముల కోసం బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు, ఎన్కేపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆడుకునే వయసులో తండ్రికి తలకొర్వి

తండ్రి మరణంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం

తమ్ముని మరణ వార్త విని కోమాలోకి అన్న

చిన్నశంకరంపేట, జూన్ 7,ప్రభాతవార్త: ఆడుకునే పసి వయసు... అసలు మాటలు కూడా సరిగా రాని చిన్నారికి చిన్న వయసులో తీరని దుఖం.... అసలు తండ్రి చనిపోయాడు అనే నిజాన్ని కూడా అర్థం చేసుకోలేని వయసు వారిది... కాని తండ్రి మృతి ఆ చిన్నారులను తీరని దుఖంలోకి నెట్టేసింది. ఊహ తెలియని వయసులో పసికందు తండ్రి గుండెలపై ఆడుకునే కొడుకు అదే తండ్రికి దహన సంస్కారాలు చేస్తుంటే... ఆ తల్లి పడే బాధ వర్ణనాతీతం... వివరాల్లోకి వెళితే....మండల పరిధి ఎస్.కొండాపూర్ గ్రామానికి చెందిన శోభన్‌బాబు(35), వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య స్వప్న, కూతురు వెన్నెల, నవ్యశ్రీ, కుమారుడు రాజేష్‌తో కుటుంబం వారికి ఉన్నంతలో జీవిస్తున్నారు. కాగా విధి వక్రించడంతో కొన్నిరోజుల క్రితంనుండి శోభన్‌బాబుకు అనారోగ్యంతో బాధ పడుతూ మెదక్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నాడు. శోభన్ బాబుకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్‌లు రక్త సంబంధిత వ్యాధి వచ్చిందని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం భాగ్యనగరానికి వెళ్లాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రిలో రూ. 8 లక్షలకుపైగా వెచ్చించి వైద్యం చేయించినప్పటికి ఫలితం లేకపోయింది. శనివారం భాగ్యనగరంలోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శోభన్‌బాబు మృతి చెందాడు. తమ్ముడి మరణవార్త విన్న అన్న రాజు సైతం కోమాలోకి వెళ్లాడు. అతను ప్రస్తుతం అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నాడు. అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి ఆటలాడుకునే రాజేష్ తండ్రికి దహన సంస్కారాలు చేశాడు. ఉదయం లేచి డాడీ ఎక్కడా అని అడిగితే ఏం చెప్పాలని శోభన్‌బాబు భార్య రోధిస్తున్న తీరు అక్కడున్నవారిని కలిచివేసింది. గ్రామంలో అందరితో కలిసిమెలసి ఉండేవాడని, అతడు లేడంటే నమ్మలేకపోతున్నామని మిత్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

పంచాయతీ వార్డులను యధాతథంగా మున్సిపల్ వార్డులుచేయాలి



మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గుమ్మడిదల జూన్ 7(ప్రభాతవార్త) : నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపాలిటీలో పాత పంచాయతీ వార్డులను యదాతథంగా కొనసాగించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ పాత గ్రామ పంచాయతీలో ఉన్న వార్డులనే ప్రస్తుత మున్సిపాల్ వార్డులగా మార్పు చేయగలరాని గుమ్మడిదల మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులున్నట్లు ప్రభుత్వం పత్రిక ప్రకటన ద్వారా ప్రచురించిన విషయం తెలిసిందేనన్నారు. పాత గుమ్మడిదల గ్రామ పంచాయతీలో 14 వార్డులగా వుండేది అవే వార్డులను ప్రస్తుత మున్సిపాలిటీ 7 వార్డులగా మారిస్తే ప్రజలకు ఇబ్బంది వుండదు. గుమ్మడిదల మండలంలో మున్సిపాలిటీగా మారిన ప్రతి గ్రామంలో పాత గ్రామ పంచాయతీలో ఉన్న వార్డులనే ప్రస్తుత మున్సిపాల్ వార్డులగా మార్పు చేస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపారు.పాత పద్ధతిలో ఓటు వేయడానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి పాత గ్రామపంచాయితి చెందిన వార్డులను ప్రస్తుత మున్సిపల్ వార్డులుగా ఆ గ్రామంలో వరస క్రమంలో వచ్చే విధంగా మార్పు చేయాలని కోరినట్లు తెలిపారు. ఏ గ్రామంలో ఉన్న ఓటరు అదే గ్రామంలో ఓటు వేసే విధంగా మరొక గ్రామానికి మార్పు చేయకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, పడమటి మహిపాల్ రెడ్డి, బాలు గౌడ్, సాయి, భాస్కర్ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి, వీరస్వామి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నాగసాన్‌పల్లిలో బడిబాట కార్యక్రమం

మండల విద్యాధికారి చంద్రప్ప

కోట్‌పల్లి, జూన్ 7, ప్రభాతవార్త:

అందరూ చదవాలి అందరూ ఎదగాలని మండల విద్యాధికారి చంద